క్లుప్తంగా

రైతుబజార్ ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా 11. వంకాయ 60, బెండ 23, పచ్చిమిర్చి28, కాకర 23, బీర 18, కాలిఫ్లవర్ 18, క్యాబేజీ 13, కారెట్ 28. దొండ 23, ఆలు 21, ఉల్లి 29, గోకర 33, దోస 13, సొర 11, పొట్ల 13, అరటి 09, చిక్కుడు 55, అర్వి 35, మునగ 45, చిలగడదుంప 45, బీట్‌రూట్ 21, కీర 18, ఫ్రెంచ్ బీన్స్ 55, కాప్సికమ్ 45. ఈధరలు మంగళవారం 9 గంటల వరకు మాత్రమే ఈధరలు అమలులో ఉంటాయి.

అలరించిన పౌరాణిక పద్య నాటకం



వనస్థలిపురం: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని శ్రీ సాయి కళాస్రవంతి, పంపన వెంకటేశ్వర్‌రావు బృందం ఆదివారం రాత్రి వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయంలో 'శ్రీ గణపతి మహాత్యం' పౌరాణిక పద్య నాటకం ప్రదర్శించారు. వి.సూర్యప్రకాష్ దర్శకత్వంలో ఈ నాటకం సాగింది. అనంతరం కళాకారులను సత్కరించారు.

ఆకట్టుకున్న హరికథా గానం



హరికథా భాగవతారిణి బంగారులక్ష్మిని సత్కరిస్తున్న దృశ్యం

వనస్థలిపురం: శ్రీ గణపతి నవరాత్రుల సందర్భంగా కళాభారతి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి వనస్థలిపురం శారదా నగర్‌లోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో చిరువోలు బంగారులక్ష్మి భాగవతారిణి 'మారుతి చిటికెలు' హరికథా గానం రసవత్తరంగా సాగింది. కళాభారతి సంస్థ కన్వీనర్ కొప్పోలు జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ మాల మహానాడు అధ్యక్షుడిగా సంతోష్

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ మాల మహానాడు అధ్యక్షుడిగా ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన చవతి సంతోష్‌ను నియమిస్తూ సోమవారం జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు జి.చెన్నయ్య ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

రూ.1.80 లక్షలు పలికిన రాక్‌టౌన్ రాజ్‌మహల్ లడ్డూ



రాజ్‌మహల్ గణనాథుని లడ్డూను దక్కించుకున్న తుమ్మలపల్లి శ్రీకాంత్‌రెడ్డి దంపతులు

మన్సూరాబాద్: నాగోలు డివిజన్ పరిధి రాక్‌టౌన్‌కాలనీలోని రాజ్‌మహల్ అపార్ట్‌మెంట్ వాసులు ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డు వేలం ఆదివారం రాత్రి నిర్వహించారు. అపార్ట్‌మెంట్‌వాసి గత ఏడాది దక్కించుకున్న తుమ్మలపల్లి శ్రీకాంత్‌రెడ్డి– పావని దంపతులు మరోసారి రూ.1,80,300లక్షలకు గణనాథుని లడ్డూను వేలంలో దక్కించుకున్నారు.

పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నివాళి



మన్సూరాబాద్: పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఎల్‌బీనగర్ చంద్రపురికాలనీలోని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. నాయకులు నాంపల్లి రామేశ్వర్, నాగిరెడ్డి, కృష్ణవేణి పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాకు బీపీ మిషన్లు

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ కార్పొరేటర్ తీగల మాధవిరెడ్డి బస్తీ దవాఖానకు బీపీ మిషన్లు అందజేశారు. సోమవారం తన జన్మదినం సందర్భంగా ఆస్పత్రికి అవసరమగు సామగ్రిని వితరణ చేశారు. ప్రతీ సంవత్సరం తన పుట్టిన రోజున ఆస్పత్రికి, అంగన్‌వాడీ కేంద్రాలకు అవసమరయ్యే సామగ్రి అందజస్తున్నానని కార్పొరేటర్ చెప్పారు.

ఘనంగా గణనాథుడికి పూజలు

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎల్‌బీనగర్, మలక్‌పేటలో ఘనంగా జరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద అన్నప్రసాద వితరణలు జోరుగా సాగుతున్నాయి. పలువురు నాయకులు గణానాథులకు ప్రత్యేక పూజలు చేపడుతున్నారు.



హయత్‌నగర్ వినాయక్‌నగర్‌కాలనీలో..



ఎంఎం మహేందర్ యూత్ అసోసియేషన్ వద్ద...



ఎల్‌బీనగర్ భరత్‌నగర్‌కాలనీలో..



మన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్‌లో..



ఎల్‌బీనగర్‌లోని సరస్వతినగర్‌లో



సైదాబాద్‌లో..



ఆర్‌కేపురం టెలిఫోన్ కాలనీలో..



అల్కాపురి కాలనీ జూబ్లీ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో ..



సరూర్‌నగర్‌లో.. డీజీ ఎం. శ్రీనివాస్



దిల్‌సుఖ్‌నగర్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..



దిల్‌సుఖ్‌నగర్ పీఅండ్‌టీ కాలనీలో..



లింగోజిగూడ దర్మపురి కాలనీలో..



ఎన్జీవోస్ కాలనీలో..



గడ్డిఅన్నారం పీఅండ్‌టీ కాలనీలో..

రోడ్డు వెడల్పు విషయంలో ఆందోళన వద్దు

– ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: హస్తినాపురంలోని జిల్లాపరిషత్ రోడ్డు వెడల్పు విషయంలో ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం వస్తుందని ఎల్‌బీనగర్ శాసన సభ్యుడు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని జిల్లాపరిషత్‌రోడ్డు ప్రధాన రహదారిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో జడ్పీ రోడ్డు వెంటఉన్న గృహాలు ,వాణిజ్యసముదాయాల యజమానుల సమావేశానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ రోడ్డును తెలంగాణ చౌరస్తా వరకు 100 ఫీట్ల వరకు వెడల్పు చేయాలని జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో తీర్మానం చేశారన్నారు. దీంతో తమ గృహాలు, షాపులు పూర్తిగా కూల గొట్టాల్సివస్తుందని దానిని 60 ఫీట్లకు పరిమితం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గజ్జెల మధుసూదన్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

భారత భాగ్యసమృద్ధి యజ్ఞం సంకీర్తన పాదయాత్ర

మలక్‌పేట: నగరంలోని సీతారాంబాగ్ శ్రీరామమందిరంలో 45 రోజుల పాటు నిర్వహించనున్న భారత భాగ్య సమృద్ధి యజ్ఞం ప్రచారంలో భాగంగా సోమవారం మూసారంబాగ్‌లో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాగ నిర్వాహకులు మాధవీలత కొంపెల్ల, మేనేజింగ్ ట్రస్టీ లతమా ఫౌండేషన్ కార్యకర్తలు చేపట్టిన పాదయాత్ర బ్యాండ్ బస్తీలో ప్రారంభమైంది. సంకీర్తన పాదయాత్ర సంజీవయ్యనగర్, కృష్ణతులసినగర్, పెద్దబజార్ మీదగా సాయినగర్ వరకు కొనసాగింది.



మూసారంబాగ్‌లో సంకీర్తన పాదయాత్రలో పాల్గొన్న మాధవిలత, భక్తులు

'సాక్షి' స్టడీ మెటీరియల్‌తో ఉత్తమ ర్యాంకులు



బడంగ్‌పేట్: విద్యార్థులకు ఉపయోగపడేలా సాక్షి దిన పత్రిక ఆధ్వర్యంలో వెలువడుతున్న విద్యార్థి స్టడీ మెటీరియల్‌ను పదవ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ర్యాంకులు సాధించాలని 30వ డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్నారెడ్డి కోరారు. సోమవారం ఆమె బడంగ్‌పేట జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు సాక్షి విద్యార్థి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థి స్టడీ మెటీరియల్‌లో 10వ తరగతి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా అక్షరీకరించారన్నారు. కరెంట్ ఎఫైర్స్, జీకే, సైన్స్, ఫిజిక్స్, మ్యాథ్స్, అంతరిక్ష పరిశోధన వివరాలు, స్పోర్ట్స్, క్రికెట్, న్యూమరికల్, మెంటల్ ఎబిలిటీ, ఫజిల్స్, వింతలు, విశేషాలు ఇలా ప్రపంచంలో నలుమూలల జరుగుతున్న విషయాలను మీ ముందుకు తీసుకువస్తోందన్నారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకుని ఉత్తమ ర్యాంకులు సాధించాలని కోరారు. సాక్షి స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని పది జీపీఏ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతితోపాటు అవార్డులు అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.అర్జున్ పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు 'ప్రభుత్వ' విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న కార్పొరేటర్ స్వప్న, ఉపాధ్యాయులు

బడంగ్‌పేట్: ఇటీవల హనుమకొండలో నిర్వహించిన ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి (అండర్–17) పోటీల్లో బడంగ్‌పేట్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు సత్తా చాటారు. 9వ తరగతికి చెందిన విద్యార్థులు కె.ధనలక్ష్మి వంద మీటర్ల పరుగుపందెంలో, పి.నవ్య, ఎం.పల్లవి జావెలింగ్ త్రోలో, డి.పార్వతి కబడ్డీలో పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్టోబర్ 2 నుంచి 8వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విదిషాలో నిర్వహించే జాతీయ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపాల్ కె.అర్జున్ తెలిపారు. ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి టీటీఏ పోటీల్లోనూ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి ఎం.శ్రీచరణ్ టేబుల్ టెన్నిస్ విభాగంలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయినట్లు తెలిపారు. ఈ మేరకు వారిని సోమవారం 30వ డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్న అభినందించారు.

ఆలయ పూజా సామగ్రి స్టాల్స్ టెండర్‌కు విశేష స్పందన



టెండర్‌ను పరిశీలిస్తున్న ఎండోమెంట్ అధికారులతో పాలక మండల సభ్యులు

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజినేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలోని పూజా సామాగ్రి విక్రేత స్టాల్, కొబ్బరి చిప్పల సేకరణ, వాహనాల పార్కింగ్, అమ్మవారి శేషవస్త్రాల సేకరణకు సోమవారం సాయంత్రం జిల్లా ఎండోమెంట్ పరిశీలకులు మురళీకృష్ణ సమక్షంలో నిర్వహించిన టెండర్‌కు విశేష స్పందన లభించింది. పూజా సామాగ్రి విక్రయించేందుకు స్థానిక నివాసి భాస్కరాచారి ఒక కోటి యాభై ఏడు లక్షల అయిదువేలకు టెండర్‌లో స్టాల్‌ను దక్కించుకున్నారు. పార్కింగ్ నిర్వహణ, కొబ్బరి చిప్పల సేకరణను సుభాష్ రూ.18.75 లక్షలకు, అమ్మవారి శేషవస్త్రాల సేకరణకు ఆవుల రవి లక్ష రూపాయలకు టెండర్‌లో దక్కించుకున్నారు.

హైలెవల్ బ్రిడ్జితో ట్రాఫిక్ సమస్యకు చెక్



మాట్లాడుతున్న అజిత్‌రెడ్డి

మలక్‌పేట: మూసారంబాగ్ వద్ద మూసినదిపై కొత్త బ్రిడ్జి ఏర్పాటులో ట్రాఫిక్ ఇబ్బందులు తీరనున్నాయని మలక్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి అన్నారు. మంత్రి కేటీఆర్ సోమవారం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల మలక్‌పేట బీఆర్‌ఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సరూర్‌నగర్ నివాసంలో మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు చెల్లూరి రఘునందన్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గౌర శశిధర్‌రావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నాయన్నారు.

బాక్స్‌డ్రైన్ పనులు ముమ్మరం చేయాలి



సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలో చేపట్టిన బాక్స్‌డ్రైన్ నిర్మాణ పనులను ముమ్మరం చేసి త్వరగా పూర్తిచేయాలని కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం డివిజన్ పరిధిలోని సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో కార్పొరేటర్ ఎస్ఎన్‌డీపీ అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో కొనసాగుతున్న బాక్స్‌డ్రైన్ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఎన్‌డీపీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోహిణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్, పాల్గొన్నారు.

వెంకట సిద్ధార్థకు ఉత్తమ పారిశ్రామిక వేత్త అవార్డు

నాగోలు: ఉత్తమ పారిశ్రామికవేత్త అవార్డును ఎల్‌బీనగర్‌లోని భాస్కర ఇన్ఫో మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకట సిద్ధార్థ సుమన్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ నిర్వాహకులు ప్రకటించారు. అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ బీఎస్‌పీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో సిద్ధార్థ సుమన్‌కు సోమవారం అందజేశారు. అక్టోబర్ 15వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు.



బెస్ట్ పారిశ్రామిక వేత్త అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న నల్ల రాధ కృష్ణ..

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



బోడుప్పల్: అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బోడుప్పల్‌కు చెందిన డి. మధుసూదన్‌కు రూ.44.500 వేలు, కావ్యకు రూ.25 వేలు, లావణ్యకు రూ.60 వేలు మంజూరు కాగా సోమవారం మంత్రి చేతులమీదగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్‌యాదవ్, నాయకులు పడతం లోకేష్, కామగల్ల నర్సింహా, పోతుల మల్లేష్, సామల జయేందర్‌రెడ్డి, రాంచందర్, నరహరి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల డిమాండ్లు నెరవేర్చాలి



సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి

మీర్‌పేట: అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి అన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు సోమవారం బాలాపూర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. నర్సిరెడ్డి మాట్లాడుతూ.. 15 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. వారికి రూ.26వేల వేతనం , పెండింగ్ టీఏ, డీఏల బకాయిలను విడుదల చేయడంతో పాటు వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సీఐటీయూ జిల్లా నాయకులు నర్సింహా, ఎల్లయ్య, సుకన్యకుమారి, రేణుక, నీలమణి, సత్తెమ్మ, జానకమ్మ, సరిత, కల్పన తదితరులు ఉన్నారు.